# కొడిగట్టిన దీపాలు

**ఊర్వశి**



**అది అక్టోబరు నెల ఆఖరి వారం.**

అంతకు క్రితం రెండురోజులనుండి ఆకాశం మబ్బుపట్టి, అంతకు క్రితం రోజు సాయంత్రం నుండి సన్నని వానపడ నారంభించింది. ఆరోజుదయంగాలి తోడ్పడింది వానకు. ఉదయంవేళ ప్రారంభమైన గాలివాన సాయంత్రానికి ఉధృతమైంది.

రేడియో ఏదో చెప్పిందట ఆరోజుదయం.

అసలు రేడియో చాల విషయాలు చెపుతూ ఉంటుంది. కానీ వినేవాళ్ళే తక్కువ. వినగలిగే వాళ్ళు చాలతక్కువ. కాని వినవోచని వాళ్ళు మాత్రం చాల ఎక్కువ. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని, ఆ గాలులు ఆ సముద్రతీరప్రాంతంమీదుగా పయనించి పోగలవని అందరూ వినలేదు. ఆవూరి మీదుగా, ఆ పూరిళ్ళమీదుగా ఆగాలులు ప్రయాణిస్తాయని వూహించినవారు చాల తక్కువ. వారి నుండి కొందరు విన్నారు. విన్నవాళ్ళు చెప్తూనున్నారు. అలాగ వినివాళ్ళు చాలమంది ఉన్నారు చందమ్మగాని, దానికొడుకు కుంటి రంగడుగాని, వాడి తమ్ముడు రాములు గాని వినలేదు.

కాని వీచేగాలుల భావం అందరికీ తెలుసు. వీచే గాలుల తీవ్రత అందరికీ తెలుసు. గాలి పాడినపాట అందరూ విన్నారు. అది వానకాదు. ఒట్టిగాలికాదు వెర్రి గాలివానకాదు అసలు సిసలు తుఫాను

అది తుఫాను అనే అర్థం చేసికుంది, గోనెపట్టా మీద మెడవరకు చిరుగుల దుప్పటిని కప్పుకుని గాలిలో రెపరెపలాడుతూ వెలుగుతున్న బుడ్డి దీపాన్నిచూచి, గాలిని వింటున్న చందమ్మ, మలేరియా జ్వరంతో బాధపడుతూ, చలికి వణుకుతు. ఆమెకు కొంత దూరములో అదే రకపు గోనెపట్టా మీద సన్నని కుంటికాళ్ళను కడుపుకు దగ్గరగా తెచ్చుకుని తమ్ముడి రాకకోసం ఎదురుచూస్తున్న రంగడితో కూడా చందమ్మ అదే విషయాన్ని చెప్పి, అది తుఫానని ధృవపరచింది

అప్పటికే రాత్రి ఎనిమిది గంటలయింది. ఏడు గంటలకే వచ్చే రాములు అప్పటికీ రాలేదు కడుపులో ఆకలి కరకరమనసాగింది రంగడికి. తల్లి నేదో అడగబోయాడు. కారణంకోసం ఎదురుచూచే ఆమె కళ్ళ లోని ఆవేదనను చూచి ఆగిపోయాడు. నాలుగు నెలల పొద్దుట మలేరియా జ్వరంలో మూలబడిన చందమ్మ కదలలేనిదై, సంసారాన్ని ఈదలేని అసమర్థురాలై మూలుగుతున్నప్పుడు, చిన్న వయసులో సన్న రాములు బస్సుస్టాండులో మూటలు మోసి ఇంటిని నడుపుతూంటే, తన అసమర్థతకు తలవంచుకొని కుమిలిపోయే ఆమెలో దాగే సంఘర్షణ రంగడికి తెలియనిదికాదు ఆమెలో రగిలే బాధ వాడికి అర్థంకాకపోలేదు తాను ప్రతిదీ ఏం చేయగలడనే నిస్పృహ, తన తన పిల్లలను ఏరకంగా సహాయకారి కాదన్నభావాలు చందమ్మలో ఉన్న సంగతిమాత్రం వాడికి తెలియదు నడువకాళ్ళులేని ఎవరికీ ఉపయోగపడని తనలాంటి వాళ్ళు ఎందుకు బ్రతికి ఉండాలో వాడికి తెలియదు అసలు తనలాంటివాళ్ళను దేవుడెందుకు సృష్టిస్తాడో వాడికి తెలియదు

కాని వాడికి ముఖ్యంగా తెలిసింది ఒకటి ఉంది ఆకలైనప్పుడు "హోయమ్మా! ఆకలే!" అని అనటం. అది పగలు అన్నివేళలాకాదు. ఆమెతో ఏకాంతంగా ఉన్నప్పుడే. ఒక్కొక్కప్పుడు వాడి అంచనా తప్పవుతుంది ఆ సమయంలో తల్లి ఏమంటుందో, ఏమనితిడుతుందో వాడికి తెలుసు "హోరి యదవ సచ్చినోడా! తిండంటేనా నేడ తెచ్చేదిరా? నానేమన్నా సంపాయిస్తున్నాన్రా? ఈ చలిజ్వరం నా పేనాలు తీస్తావుంటే నానే ఇంటికాడి కెళ్ళేదిరా? [illegible] సచ్చినోడా? తమ్ముడు సంపాయిస్తే ఉంటే కూర్చొని తింటావుంది పొద్దు తేచిందిసాలు "ఆకలో! ఆకలో!" అంటె నానేడ పెన్నాన్రా? దొంగ సచ్చినోడ! సన్నాసి నన్నేపుగడంగ్రట్టా? యదవ సచ్చినోడా నీ!" ఈ రకంగా సాగిపోతాయి ఆమె తిట్లు కాని అది నిజంగా కోపంకాదని, అలాంటి కోపం ఎంతో కాలం ఉండదని వాడికి తెలుసు ఆమెకోపం అంతలోనే కరిగిపోతుంది. కన్నీరు పెట్టుకొని, అంతులేని బాధపడుతూ, లేచివచ్చి కౌగిలించుకొని బోరున ఏడుస్తుంది

"ఏమనుకున్నా సచ్చినోడా! నాజీవ్వాడి పోనాదికాదు యదవబతుకు! కన్నపిల్లలకి కూడు పెట్టలేని బతుకెందుకు? పన్నావ్వారు సావనియ్యాదు బతకనియ్యదీ మాయదారిరోగం" అని ఆమె దుఃఖంతో కుమిలిపోవటం వాడికి తెలుసు.

తల్లి తిడితే ఏడుపొస్తుంది వాడికి. తల్లి ఏడ్చినా ఏడుపొస్తుంది వాడికి. అసలు తన బతుకును చూచుకుంటేనే ఏడుపొస్తుంది వాడికి తొడవరకు బలిష్టంగా ఉన్నా సన్నబడి ఎముకకు అంటుక్కుని వ్రేలాడే కాళ్ళు, వెయ్యావు పాదాలలా మెలితిరిగిన పాదాలు, నల్లని శరీరం, చిన్నతనంలో నుదుటను చుట్టముకాల్చి పెట్టగా ఏర్పడిన నల్లని మచ్చ, చెప్పరాని లేని దైన్యం— అన్ని అతనిలో ప్రస్ఫుటమై ఉండగా, ఏడ్వడానికి వీలు కాని బాధతో, గజ్జికుక్కలాగ,

పెంటమీద పురుగులాగ ఉన్న తనకా జీవితాన్ని దేవు డెందుకిచ్చాడో వాడికి అర్థంకాలేదు. అసలు అలాంటి జీవితాన్ని ఏంచేసికోవాలో అర్థం కాలేదు వాడికి.

బలమైన కాళ్లతో, ఆడుతూపాడుతూ, పోయే తనలాంటి పిల్లలంటే వాడికి ఈర్ష్య. పద్నాలు గేళ్లు నిండని తనజీవితంలో అంతటి దీనమైన పరిస్థితి రాసిపెట్టి ఉన్నందుకు వల్లమాలినదుఃఖం, బాధవాడిలో సుడులు తిరుగుతాయి. 'వాళ్ల కళ్లెం దుకు బలంగా ఉండాలి ? తన కళ్లెందుకు బలహీన ముళ్లై ఉండాలి?' అది వాడి బాధ. కాని అంత దుఃఖం లోనూ తన తమ్ముడు తనలాగ లేనందుకు, పైగా బలిష్ఠంగా ఉన్నందుకు వాడికి ఆనందం. కసుతే వాడి బలం. తన తమ్ముడిని చూచి ఆనందపడతాడు. గర్వపడుతాడు. తమ్ముడు కనిపిస్తే దృష్టిని పొందిన కబోదిలా ఆనందపడతాడు.

రహస్యంగా తల్లిచూడకుండ తనకాళ్లవైపు చూచుకుంటాడు. మెలితిరిగిన తనపాదాల నిమురు కుంటాడు. బలహీనమైన తనకళ్లను తదేకంగా చూచుకుంటూ కూర్చుంటాడు. ఒక్కొక్కప్పుడు వాడికాళ్లు, అందరికాళ్లలాగ బలిష్ఠంగా ఉన్నాయని పిస్తుంది వాడికి. క్రింది పెదవిని పళ్లతో బిగబట్టి రహస్యంగా లేచి నిలబడాలని నడవాలని ప్రయత్ని స్తాడు.

రంగడు గోడను పట్టుకుని లేవడం, పడి పోవటం, కళ్లారా చూస్తూ, అలాంటి ప్రయత్న మేదీ చేయవద్దని చెప్పాలనుకుని నీరసంమీద చెప్ప లేక నేలమీదపడిపోయిన రంగడిని చూచి కన్నీరు పెట్టుకుంటుంది చంచమ్మ. ఒంట్లో ఏమాత్రం శక్తి ఉన్నా వచ్చిలేవ దీస్తుంది. అప్పటికప్పుడే నీరసంవచ్చేస్తే కోపంమీద రంగడిని బాద బాదేస్తుంది. తిడుతుంది. తరువాత భోరున ఏడుస్తుంది. అదంతా రంగడికి మామూలే. తల్లితిట్టిన తిట్లు, కొట్టిన దెబ్బలు, వాడిని బాధించలేకపోయినాఆమె ఏడుపు మాత్రం వాడిగుండెల్ని పీల్చి పిప్పిచేస్తుంది.

'నాను సచ్చిపోతాను బగమంతుడా ! నన్ను తీసి కెల్లిపో !'' అని దేవుని కోరుకుంటాడు రంగడు. మవునంగా ప్రార్థిస్తాడు. దేవుడు వాడి ప్రార్థనను ఎంతవరకు విన్నాడో వాడికే తెలియదు. వాడు మాత్రం ప్రార్థనలమూగగానేచేయాలి. చంచమ్మ వింటే వూరుకోదు. తిట్టదు. కొట్టదు. తల బాదుకొని ఏడుస్తుంది. తల్లి ఏడుస్తూంటే వాడిగుండె ఏమిటో అయిపోతుంది. తల్లితోపాటూ వాడూ ఏడ్చేస్తాడు.

'మాయమ్మ యాడవకూడదు'—అది వాడి నిశ్చయం.

'నాను సచ్చిపోతే మాయమ్మ ఏరువదూ ? ఏడుస్తాది.'' ఆలోచనవచ్చినప్పుడల్లా వాడిగుండె గుభిల్లుమంటుంది. ''మాయమ్మ, మాయమ్మ ఏడిస్తే నాను సూడగల్నా ? సూసియాడకుండ ఉండ గల్నా ? మాయమ్మ ఏడిస్తే నాకేడుపొస్తాది. నానేడిస్తే మాయమ్మ ఏడుస్తాది. ఇంకెట్టా ఏడ వటం బగమంతుడా ?''—ఏడుపొస్తుంది వాడికి.

తాను చచ్చిపోయిన తరువాత తనతల్లి ఏడ్చినా తాను చూడలేనన్న సత్యంకన్నా, తను చచ్చిపోయిన తరువాత తనతల్లి తనకోసం గుండె బ్రద్దలయ్యేలా ఏడుస్తుందన్న సత్యం మాత్రం వాడికిచావు కన్నా, తన దీనావస్థకన్నా, కఠినంగా క్రూరంగా ఉంటుంది.

''నాను సచ్చినా అమ్మేడుత్తాది. నాను బతికున్నా అమ్మేడుత్తాది. ఇంకెట్టావస్వడం బగమంతుడా?''— ఆలోచనలో పడతాడు వాడు.

'నాను సచ్చినా సవ్వను. మాయమ్మకోసం బతి కుంటా. నాను సవ్వను'—అనుకుంటాడప్పుడప్పుడు.

''కనక మాలచ్చిమి గుడికాడికో, ఎంకటరమణ మూర్తిగుడికాడికో నన్ను తీసికపోరా తమ్ముడూ? నేను అందర్ని గుడ్డపర్చుకుని సంపాయిస్తాను'' అన్నాడొకసారి వాడు కాసులుతో. తండ్రి బతి కున్న రోజుల్లో, తల్లితండ్రి తీసికెడితే వెంకట రమణ మూర్తి గుడికెడుతూ, తల్లిచంకలోనుండి, కుంటో ళ్లను, గుడ్డోళ్లను వారి ముందు డబ్బులువేసే వాళ్లను చూశాడు. వాడి హృదయ ఫలకంనుండి చెరిగిపోని ఆ దృశ్యం, వాడికి జీవితంమీద ఆశ కలిగిస్తూ ఉంటుంది.

కాని వాడి కోరికమాత్రం కాసులికి నచ్చలేదు.

## మినీ ఇంటర్వ్యూ



'చదువుకో వలసిన రోజులుకావు ఇవి ! చదువు కొనుక్కో వలసిన రోజులు ! అడ్మిషన్ మొదలు నోట్ బుక్కుల వరకూ రూపాయలు వెదజల్ల వలసిందే ! ఈ దుస్థితిలో భారతదేశములో విద్యా వంతులు ఎలా పెరుగుతారు ?...' అని అడిగింది — ఈనాటి చదువుల గురించి చెబుతూ కుమారి కపిల సంధ్య. విజయవాడ అమ్మాయిల కాలేజీలో చదువుకుంటున్న సంధ్యకు ఎప్పుడూ ఫస్టు మార్కులే !...

ఎన్నో సాంస్కృతికోత్సవాలలో పాల్గొని ఎన్నో బహుమతులు అందుకున్న సంధ్య— 'మరీ పుస్తకాల పురుగులాగ చదవటం కంటే ... కాస్త రిలీఫ్ కోసమయినా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి...' అంటుంది.

సినిమాలంటే పిచ్చి లేదు ! ఇష్టం మాత్రం వుంది ! ఉద్యమాలు, సమ్మెలూ అంటే ... సరదా — కారణం ... సెలవులు వస్తాయట ! డాక్టరేట్ పొందాలని కోరిక.

[గీతా ఫీచర్స్.]

''హోరన్నియా ! నికిదేంబుద్దిరా ? నానేమైపో నాన్రా! ముష్టిడుక్కోనానికి మనము ముష్టోళ్లమా? అయ్యేబతికుంటే బంటురోత్తయినా, తాసీల్దారులాగ ఉండేటోడు కాడా ? మనమ్మకే ఈ సలిజొరం రాకపోతే నీవిసుంటి మాటలనేటోడినా ? అయినా నానేమైపోనాను ఇంకెప్పుడి సుంటి మాటలనబోక. నాకు కోపమొస్తాది. ఆ !''—అని అనేవాడు కాసులు.

''మనం ముష్టోల్లమా ? కానేకాదు'' అను కున్నాడు రంగడు తమ్ముడితో అన్నమాటలను తల్లితో అనటానికి వాడికి ధైర్యం లేకపోయింది.

''అయ్యే బతికుంటే......'' కళ్లల్లో నీళ్లు తిరిగాయి వాడికి. గతాన్ని తలచుకో బుద్ధికాలేదు.

''అమ్మకే మాయదారి జొరం రాకపోతే అమ్మి ట్టాంటి మాటలనేదా ? అమ్మమంచిది. శాన మంచిది. తమ్ముడో ?... ఆడూ శానమంచోడు. ఆడుదరమపెబువు. ఆడే సంపాయించకపోతే ఏమై పోదురంతా? నానే మంచోణ్నికాను. ఈ కాళ్లతో ఎందుకీ బతుకు ? సవ్వాల ? ఎవురికీ తెలియక సవ్వాల!! అమ్మకే తెలీక సవ్వాల!!!.....'' బయట గాలి ఉధృతంగా వీస్తూంటే చావాలనే కోరికబలీయ మైంది వాడిలో.

అంతలో వాడి కడుపులో ఆకలి కరకరలాడింది. ''అమ్మా ఆకలే!''—నోటిదాక వచ్చింది.

కాని తల్లి ముఖం చూస్తే వాడికామాటలనాలని పించలేదు.

ఎడతెరపిలేని తుఫానులో, కాసులు బస్సు స్టాండుదగ్గర డబ్బు సంపాదించాలన్న దృష్టితో ఎంతయాతన పడుతున్నాడో, ఏమవుతున్నాడో, అని చంచమ్మ తల్లడిల్లిపోతోంది. ఆమె కాకలిబాధ మీద దృష్టిలేదు. గాలివీస్తున్నప్పుడల్లా కాసులేమై పోయాడో అనే బాధ ఆమె గుండెల్లో సుడులు తిరగ సాగింది.

గాలి తీవ్రంగా వీస్తూనే ఉంది. వర్షంకూడ గాలికి పంతపాడుతునే ఉంది.

తొమ్మిది గంటలవేళయినా కాసులు రాలేదు.

చంచమ్మ ప్రక్కమీదనుండి లేవాలని, తలుపు వరకు వెళ్లి, కొడుకు వస్తున్నదీ లేనిదీ చూడాలని తాపత్రయ పడుతోంది.

రంగడు ఆకలి నాపుకోలేక పోయాడు.

నెమ్మదిగా తల్లి దగ్గరకు డేకురుకుంటూ వెళ్లాడు మధ్యాహ్నం ఆమె తినగా మిగిలిన ఎండు రొట్టె ముక్క ఉంటుందేమో అని ఆశ. ఆ ముక్క మిగల లేదన్న సంగతి వాడికి తెలియదు. ''అమ్మా! ఆకలే!'' అన్నాడు రంగడు. కాసులు రాలేదన్న బాధతో నలిగి పోతున్న చంచమ్మ. తన ఆవేశానాపుకోలేక పోయింది. రంగడు తన్నులు తప్పించుకోలేకపోయాడు.

''యదవ సచ్చినోడాని ! తమ్ముడ్రానేదన్న బాధ ..మగాని, తిండిగావల్సి వచ్చినాదిరా! తిండి! మాయ సచ్చినోడాని! నాను సచ్చిన్నాడుగాని నీకీ ఆకలిపోదురా! యదవకానా!. . .'' ఆవేశంతో తిట్టుకుంటూ పోతోంది చంచమ్మ.

''రంగడి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తల్లి తిట్టి నందుకు కాదు. తల్లి కొట్టినందుకు కాదు. తుఫాను అంత తీవ్రంగా ఉన్నప్పుడు తను తమ్ముడి గురించి



# మీ వంటి అందమైన వారివి అందముగా రూపొందించుటకు

# ఐటెక్స్

## సౌందర్య సాధనములు

మనోరంజకమైన రంగులలో ఐటెక్స్ స్పెషల్ బిందీ (తిలకం) యిప్పుడు ప్లాస్టిక్ సీసాలలో దొరుకుచున్నది.




**Aravind Laboratories**
MADRAS-33

AL 6




ఆలోచించక ఆకలి గురించి ఆలోచించినందుకు. అసలు తమ్ముడేమైపోయాడో అనే ఆలోచన తన బుర్రకు రానందుకు ఏడిచాడు రంగడు.

రంగడి బాధ అర్థమైంది చంచమ్మకు. దుఃఖాన్ని పట్టలేక పోయింది. గబుక్కున రంగడిని అక్కున చేర్చుకుంది. తల నిమిరి, ఒళ్ళు నిమిరి ఏడ్చింది. తన చేతగాని తనానికి తన్ను తిట్టుకుంది. కొంతసేపు రంగడిని పట్టుకుని ఏడిస్తేనే గాని బాధ తగ్గలేదు. రంగడు తల్లి కళ్ళు తుడిచి తన కళ్ళు తుడుచుకున్నాడు. ఏడ్వవద్దని బ్రతిమిలాడాడు. ఆమె కళ్ళను పూర్తిగ తుడుచుకోగానే ఆమె ఒడిలో తలదాచుకుని ఉండిపోయాడు. అప్పటికి వాడు ఆకలిని మరచిపోయి చాల కాలమైంది.

నిశ్చల నేత్రాలతో చూస్తూ కూర్చుంది వీధి వైపు చంచమ్మ. తుఫాను గాలి వెంటా తలుపు తోసుకుని ఇంటిలోకి ప్రవేశించాడు కాసులు. తల మీదనుండి నీరు ధారాపాతమై ప్రవహిస్తూంటే తలుపు దగ్గర నిలబడి గడగడ వణికిపోతూ అక్కడనుండే చొక్కా వెనుకనుండి పొట్లాలను తీసి తల్లి కందిస్తూ నిలబడ్డాడు కాసులు.

తమ్ముడిని చూశాడు రంగడు. పోయినదేదో దొరికినట్టనిపించింది వాడికి.

"వోయమ్మా! తమ్ముడొచ్చిసినాడే! తమ్ముడు" అంటూ ఆనందంగా కేక వేశాడు. లక్ష రూపాయలు లాటరీలో తెచ్చుకున్నవాడి ఆనందం కన్నా ఏమాత్రం తక్కువ కాదు వాడి ఆనందం.

అన్నను చూచి ఆప్యాయంగా నవ్వాడు కాసులు. అక్కడనుండే చేతిని ముందుకు చాచి "అమ్మా! ఇదిగోనే నీకు రొట్టె, మాకు పప్పులు సన్నం. ముంగల పట్టుకో. తడిసి పోతంది." అన్నాడు కాసులు. చంచమ్మ వాటినందుకుంది.

దీపం బుడ్డి ముందు పప్పులు సన్నం పొట్లాలని విప్పుతూ "రంగా! రా! రా!" పిలిచింది చంచమ్మ.

"తమ్ముడ్రా నియ్యే! ఆడూ నానూ, కలిసే తింతాం! వోర తమ్ముడా! తడి గుడ్డలిప్పెయరా!" అంటూ దేకురుకుంటూ వెళ్ళి మూత ఊడిన ఒక పాతేజీ పెట్టెలోనుండి ఉతికి ఆరేసికున్న తన చొక్కా లాగూ తీసి దేకురుకుంటూవెళ్ళి కాసులు కందించాడు. కాసులు చూడకుండ కన్నీరు తుడుచుకుంది చంచమ్మ.

కాసులు తడిచొక్కాను వీధిలో పిండుకొని తల తుడుచుకొని రంగడు యిచ్చిన వాడి బట్టలు కట్టుకుని, పెద్ద మగాడిలా జుత్తును పైకి ఎగదువ్వుకొని "రా! రా! అన్నయ్యా' అంటూ రెండు సత్తు గిన్నెల ముందేసుకుని కూర్చున్నాడు. చంచమ్మ ప్రక్కమీదే కూర్చుని పప్పులుసన్నం ఇద్దరికీ సత్తు గిన్నెల్లో వేసి వారి ముందు వుంచింది

భోజనం చేస్తూ తన ఆలస్యానికి కారణంచెప్పాడు కాసులు.

"గాలి వాన సేత లాస్టు బస్సు రానేదు. వస్తాదేమో అని ఆశ. ఒలవచ్చిడానికి మనసుగా నేదు అనలిసుంటి రోజుల్లోనే ఎక్కువ కూలీ కిటుద్ది అందుకే బస్సు కోసరం ఉండిపోయినాను. రికసాల

పీటికయ్యే సద్దుకున్నాయి. నాను మరిద్దరమే మిగిల్నం. బస్సు రానేదు గాని స్టాండుకాడి నుండి ఒటేలుందినూడూ అక్కడున్నండి ఒక పెట్టె మోయించినాడు. నడిపించినాది తక్కువ దూర మైనా రూపాయి డబ్బులిచ్చినాడు" అన్నాడు. అంతలో ఏదో జ్ఞాపకం వస్తే లేచి ఆరేసిన చొక్కా జేబులోంచి రూపాయి నోటును తీసి తల్లి చేతిలో పెట్టి- ఇయ్యాలకిది మిగిలినాది" అన్నాడు కను బొమలెగరేస్తూ. అంత ఎక్కువ మొత్తం మిగ ల్చటం అదే మొదటి సారి వాడికి. కాసులు తల నిమిరింది చంచమ్మ ప్రేమతో.

అన్నం తినటం ముగించి ఇద్దరూ చేతుల గిన్నెల్లో కడుగుకున్నారు. గిన్నెల్ని ఒకమూలకు సర్దాడుకాసులు ఇద్దరూ చెరో ప్రక్కన గోడలకు చేరువుగా గోనెం కాల పర్చుకుని నిద్రకుపక్రమించారు. కాసులు నిద్ర పోక కబుర్లు మొదలు పెట్టాడు

"రోజుకు రూపాయి మిగిల్చాదనుకోయే అవ్వా! నెలకెంతవుద్దే ? .. . నెలంటే ముప్పయి రోజులే ? అంటే ముప్పయి రూపాయిలవుతాది సమ్మచ్చరానికో ? . ఏపే అమ్మా! . సెప్పవు ? సమ్మచ్చరానికైతే బోలెడవుద్ది . . రావుణ్ని అడిగితే సెప్తాడులే! ఆడు అయిదోతరగతి పంతులు బడిలో సదివాడంట .. అమ్మా! ఆడు పద్దెలు కూడ సపుతాడు. సినేమాలు గోడమీద నూసి సదివి ఆడే సెప్తాడు. . ఆడికన్నీ ఎరిక . ఆడే అంటాడు . 'వోరి కాసులూ! మన మెంత కాలం మూటలు మోసినా గే బతుకులింతే కాని వోపిక పట్టాల . మరి మన సూరయ్య . కొడుకులేడూ. . సిత్రిగాడు. . . ఆడు. ..మరి మననాగే మూటలు మోసేటోడా ? మరేమన్నావా? అయితే ఆడు సంపాయించిందంతా ఖర్చు పెట్టే లేదు వాళ్లమ్మకాడ దాచినాడంట . దాచే మరి . రిక్సా కొన్నాడుగదా?. . మనం కూడ అట్టానే సెయ్యాలా! ' అంటడు అమ్మా! ఇంటున్నావే! నాను కూడ రిక్సా కొనేత్తానే అప్పుడు . వోర అన్నయ్యా! అసలు నిన్ను నేలమీద నడనీను. రిక్సా మీదే సినేమాలకెల్తాం. ." చెప్పుకోపోతున్నాడు కాసులు.

చంచమ్మ మౌనంగా వింటున్నది వాడు కబు ర్లను. రంగడు వూ కొడుతున్నాడు ఉత్సాహంలో. మధ్యమధ్యన ప్రశ్నలు వేస్తున్నాడు. 'ఇంత చిన్న బుర్రలో ఎంత పెద్ద వూహలున్నాయి!' చంచమ్మ కళ్ల నీళ్లు తిరిగాయి ఇక ఎట్టి పరిస్థితులలోను రంగడిని కొట్టకూడదని నిశ్చయించుకుని వోపిక తెచ్చుకుని ఇద్దరికీ చిరుగుల దుప్పట్లు కప్పి దీపం తగ్గించి తన ప్రక్కకు చేరింది చంచమ్మ.


మాటాడుతూ మాటాడుతూ నిద్ర కొరిగాడు కాసులు . కాసులు నిద్రకొరగగానే తను గోడకు దగ్గరగా జరిగి నిద్రకుపక్రమించాడు రంగడు

చెరో గోడ ప్రక్కగా, చిరుగుల దుప్పట్లలో కాళ్లు ముడుచుకొని పరున్న ఇద్దరి పిల్లల్ని చూచి 'నాను ఏదైపోయినా బాధనేదు. కాసులే రంగడికి కాళ్లు ఆడు అన్నకింత తిండి పెట్టకపోడు .ఏటో. . యెదవ బతుకులు ." నిట్టూర్పూస్తూ కళ్లు మూసు కుంది చంచమ్మ.

గాలి అవతల ఏడుస్తూనే ఉంది ఒక్కొక్కప్పుడు. గుయ్యి గుయ్యని శబ్దం చేస్తోంది. అప్పుడప్పుడు కొద్ది సేపు విశ్రాంతి తీసుకుంటున్నాది గాలిలో గాలిలో గుయ్యిన్న శబ్దం అలలు, అలలుగాలేచి పడు తూంటే నేల మీది నీరు ఎత్తునుండి పల్లానికి ప్రవహిస్తూ గాలి తాకిడికి కొంత లేచి పడుతోంది పైకి గాలి తీవ్రంగా వీస్తూంటే వర్షపు జల్లులు నీటి మీద పడి తునాతునకలై, పొగమంచులా పైకి లేచి కరిగి పోతున్నాయి చెట్లాకులు, చెట్ల కొమ్మలు, రెమ్మలు గాలిలో ఫల్టీలు కొడుతూ దూరంగా ఎగిరి పడుతున్నాయి

చంచమ్మకు నిద్ర రాలేదు గుండెల్లో భయం మూలుగుతోంది. 'ఈ రాత్రి గడిస్తే చాలు' అని దేవుడికి దండాలు పెడుతున్నాది గాలి తీవ్రంగా వీస్తూనే ఉంది. వర్షం ఉధృతంగా పడుతూనేవుంది.

చంచమ్మ పూరింటి సమీపంలో ఉండి, ఏనాడు



పెళ్ళికూతురు తండ్రి ఎంత గొప్ప 'బ్రాందీ పాపు' యజమాని అయితేనేం? విడిదికి పానకం పంపమంటే విస్కీ పంపుతాడా?

నేలని వంగి చూడని, కొబ్బరి చెట్ల కొమ్మలు అమ్మవారి ముందు గణాచారుల్లా జుత్తు విరబోసు కుని వూగుతున్నాయి చంచమ్మ ఎదురింటి సాల లోంచి లేగదూడలు 'అంబా!' అని అరుస్తున్నాయి వర్షం పూచి కొడుతూవుంటే అడ్డూ ఆ పూరేని మట్టి గోడలు నేలను కూలుతున్నాయి.

సగము రాతిరి ఐం ంది

తుఫాను అలానే ఉంది

చంచమ్మ మగత నిద్రలోకి ఒరిగి పోయింది. ఆ నిద్రలో భయంకరమైన కలనేదో కంటోందామె ఆ నిద్రలో ఇంటి మీద ఏదో పడ్డట్టు, ఎవరో అరిచినట్లు అనిపించింది చెంచమ్మకు తుళుక్కుబడి లేచింది బుడ్డీ దీపం గాలికెప్పుడో ఆరిపోయింది నీటి తుప్పర్లు, చలిగాలి ఆమె చుట్టూ పరిభ్రమించ సాగాయి. చుట్టూ తడుముకుంది తాను విన్నది భ్రమ మాత్రమే అనుకుంది

అంతలో అలికిడైంది గుడిసెలో

"అమ్మా! వోయమ్మా! ఇంటి మీద ఏదో పడినాదే! నెగే . దీపం ముట్టించి సూడే! . -దేటమ్మా! నా సేతికి కొబ్బరాకులు తగల్తన్నాయి. వోయమ్మా ఈడంతా నీరేనే!. . ఒ ర్రమే. . తమ్ము డేడున్నాడో సూడే . వో తమ్ముడూ. . . వో కాసులూ! వోరా! కాసులూ . నెగరా. " గోల పెడుతున్నాడు రంగడు.

చెంచమ్మ గుండె జల్లుమంది. చుట్టూ తడుము కొని దీపం వెలిగించింది. ఇంటిమీద కొబ్బరి చెట్టు ఒక ప్రక్కగా కూలింది. ఆ వైపునున్న గోడ కూలింది. ఆ గోడప్రక్కనున్న కాసులు కనిపించలేదు.

అప్పటికప్పుడే కూలిన గోడ దగ్గరికి దేకురు కుంటూ వెళ్లాడు రంగడు. కూలిన గోడ క్రింద కాసులు మూలుగు విన్నది చెంచమ్మ. ఆమె గుండె చెరువైంది "కాసులూ!. . నా కాసులూ!"కూలిన గోడ వైపు పరుగు తీసింది చెంచమ్మ. బరువైన గోడ క్రింద కాసులు కన్నెత్తి చూశాడు ఆ చీకటిలో ఆ గాలి ఏడ్పులో నెత్తిమీద వర్షం కుండపోతగా పడుతుంటే తల్లి స్పర్శను పొందాడే గాని తల్లిని చూడలేకపోయాడు కాసులు

"అమ్మా" అన్నాడు బాధగా.

"కాసులూ!. . వో కాసులూ!!. . నా కాసులూ" . . వణికే గొంతుతో పిలిచింది చెంచమ్మ. మూలుగు ఆగి పోయింది కాసులు మాటాడ లేదు. అప్పటికే కాదు మరెప్పటికీ మాటాడలేడు. తల్లిని, అన్నను చూడాలని తాపత్రయపడ్డ అతని కళ్లు తెరిచేఉండి పోయాయి "వో కాసులూ!. .వో కాసులూ !! . నా కాసుల్యూ!! . మాటాడర్యూ!. . నా కొడకా '. ఒక్కసారి మాటాడరా ' . వో నా తండ్రీ!. ." గుండె కొట్టుకుని ఏడుస్తూ కాసులు ముఖం మీద వాలి పోయింది చెంచమ్మ.

రంగడికంతా అయోమయంగా ఉంది. తను అమితంగా ప్రేమించే తన తమ్ముడు తనతో అంతకు కొద్ది కాలం క్రితం వరకూ ఉండి మాటాడిన తన తమ్ముడు మరి ఇక లేడంటే వాడికి నమ్మ బుద్ధి కాలేదు. దుఃఖం వాడిలో పొంగులు వారింది.

"దేవుడా! వోర దేవుడా! నా తమ్ముణ్ణి తీసికెళ్లి పోయినావా? నన్నుంచి సినావా ? వో మాయదారి దేవుడా ? ఎవురికీ పనికిరాని నన్నెందుకుంచిసినావు. ఆడినెందుకు ఎత్తుకెల్లి పోయినావు. ? నాను మాయమ్మ కేటి సేయగల్గను ? మా యుందరికీ ఆడే దిక్కు గదా! ఆడినెందుకుంచిసినావు కావు. నన్నేల ఉంచీసినావు దేవుడా? నన్నేలుంచిసినావు ? నా తమ్ముణ్ణి నాకిచ్చి దేవుడా ! నన్ను తీసికెళ్లిపో నీకు మొక్కుతా ! శనారంనాడు నీకు కొబ్బరికాయ కొట్టమని మాయమ్మకి సెప్తా ! నా తమ్ముణ్ణి నాకిచ్చీ దేవుడా? ఆడి బదులు , నన్ను తీసికెళ్లిపో అమ్మా! . వోయమ్మా! నీవన్నా సెప్పే !" అంటూ తల్లి మీద వాలి పోయాడు రంగడు.

కాసులు మరణంతో పిడుగుపాటును పొందిన చెంచమ్మ ఒక్కసారి చలనం పొందినదై "రంగా. వోర నా రంగా! . నీవన్నా బతకరా నా కొడకా! " అంటూ తన చేతిలోకి తీసుకుంది చెంచమ్మ రంగడిని.

తనలాగే ఏ ప్రయోజకత్వాన్ని చూచి తల్లి తనను యింకా బ్రతికి ఉండమంటున్నాదో తెలియని రంగడు తల్లి కడుపులో తల దాచుకుని బావురుమన్నాడు.